దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. DRM/WROKS/SC/29-46/2025/OT, తేదీ: 03-04-2025 PUB/0348

దిగువ పనుల కోసం భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారు **తేదీ: 02-05-2025న 14:00 గంటల వరకు** ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.: 1, ఇ-టెండరు నెం.: 29_CO_SC_25_OT, **పని పేరు:** SW 1) సికింద్రాబాద్: 24 నెలల కాలవ్యవధి కోసం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద డ్రింకింగ్ వాటర్‌లో రెసిడ్యువల్ క్లోరిన్ నిర్వహణ. SW (2) హైదరాబాద్: 24 నెలల కాలవ్యవధి కోసం హైదరాబాద్ రైల్వేస్టేషన్ వద్ద డ్రింకింగ్ వాటర్‌లో రెసిడ్యువల్ క్లోరిన్ నిర్వహణ. **సుమారు టెండరు విలువ రూ.:** 15,22,483/-, **బయానా (రూ.):** 30,500/-, **పూర్తిచేయు కాలం నెలలలో:** 24, **నిర్వహణ కాలం నెలలలో:** లేదు.

క్ర.సం.: 2, ఇ-టెండరు నెం.: 30_CR_SC_25_OT, **పని పేరు:** SC-KZJ సెక్షన్ (DEN/C/SC): వివిధ స్టేషన్ల వద్ద 28.16 కి.మీ.ల సరిహద్దు పొడవు కోసం ట్రాక్ వెంబడి 130 కి.మీ. మరియు అంతకంటే ఎక్కువ దూరం సరిహద్దు గోడ ఏర్పాటు చేయుట. **సుమారు టెండరు విలువ రూ.:** 32,93,87,987/-, **బయానా (రూ.):** 17,97,000/-, **పూర్తిచేయు కాలం నెలలలో:** 12, **నిర్వహణ కాలం నెలలలో:** 36.

క్ర.సం.: 3, ఇ-టెండరు నెం.: 31_CR_SC_25_OT, **పని పేరు:** SW(1) SNF-MLY సెక్షన్: SW(1) MLY గూడ్స్ క్యాబిన్ మరియు MLY గేట్ క్యాబిన్ మధ్య లైన్‌పై OHE BPL/12 నుండి OHE BPL/32 వరకు కర్వ్ మరియు P&C అప్రోచ్‌ల యొక్క పునః అమరికలో భాగంగా స్టీల్ ఓవర్ హెడ్ ట్యాంక్‌ను వేరే ప్రదేశానికి మార్చడం. SW(2) MLY గూడ్స్ క్యాబిన్ మరియు MLY గేట్ క్యాబిన్ మధ్య లైన్‌పై OHE BPL/12-32 వరకు కర్వ్ మరియు P&C అప్రోచ్‌ల యొక్క పునః అమరిక. **సుమారు టెండరు విలువ రూ.:** 2,09,23,799/-, **బయానా (రూ.):** 2,54,700/-, **పూర్తిచేయు కాలం నెలలలో:** 06, **నిర్వహణ కాలం నెలలలో:** 36.

క్ర.సం.: 4, ఇ-టెండరు నెం.: 32_CR_SC_25_OT, **పని పేరు:** SC-DHNE సెక్షన్: RH గర్డర్‌తో బాక్స్ పుషింగ్ పద్ధతి ద్వారా సికింద్రాబాద్ - సీతాఫల్‌మండి స్టేషన్ల మధ్య కి.మీ. 1/1-2 వద్ద సైజ్ 1 x 10.50 మీ. x 5.90 మీ. ప్రీకాస్ట్ RCC బాక్స్ యొక్క RUB ద్వారా కొత్త బ్రిడ్జి నెం. 1/B యొక్క నిర్మాణం ప్రతిపాదించారు (డిపాజిట్ వర్క్). **సుమారు టెండరు విలువ రూ.:** 7,82,45,439/-, **బయానా (రూ.):** 5,41,300/-, **పూర్తిచేయు కాలం నెలలలో:** 09, **నిర్వహణ కాలం నెలలలో:** 36.

క్ర.సం.5: ఇ-టెండరు నం. 33_CR_SC_25_OT, పని పేరు: SW-1) SC-PBP సెక్షన్: (DEN/C/SC) 72.56 కి.మీ. ఫెన్సింగ్ పొడవు కొరకు NHAI యాంటి-క్రాష్ బారియర్/W బీమ్ స్టీల్ ఫెన్సింగ్ ఉపయోగించి వేగం 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్/ బౌండరీ వాల్ ఏర్పాటు చేయుట. SW-2) PBP-KZJ సెక్షన్: (DEN/C/SC) 56.80 కి.మీ. ఫెన్సింగ్ పొడవు కొరకు NHAI యాంటి-క్రాష్ బారియర్/W బీమ్ స్టీల్ ఫెన్సింగ్ ఉపయోగించి వేగం 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్/ బౌండరీ వాల్ ఏర్పాటు చేయుట (ఫేజ్ II), (రెండు ప్యాకెట్ల విధానం). **సుమారు టెండరు విలువ:** రూ. 48,57,62,432/- **బయానా:** రూ. 25,78,900/- **పూర్తి చేయు కాలం:** 09 నెలలు, నిర్వహణ కాలము: 36 నెలలు.

క్ర.సం.6: ఇ-టెండరు నం. 34_N_SC_25_OT, **పని పేరు:** BPQ-KZJ సెక్షన్స్: (UP &DN& UD) i)ADEN/RDM సబ్ డివిజన్‌లో SSE/P.WAY/MCI, PDPL & N/KZJ (తెలంగాణ రాష్ట్రం) మరియు ADEN/BPA సబ్‌డివిజన్‌లో SSE/P.WAY/SKZR & BPA (తెలంగాణ రాష్ట్రం)లో i) 50000 cum కొరకు సెస్ వెడల్పు చేయుట/రిపేర్, ii) 64.332 కిమీ. మొత్తం పొడవు కొరకు అవసరమైన స్లోప్ కొరకు అవసరమైన లోతులో రైల్వే ఫార్మేషన్ ద్వారా TFTR వెడల్పు చేయుట/ సెస్ మరమ్మతులు, టో ఆఫ్ బ్యాంక్‌సమీపాన లో లేయింగ్ ఏరియాలు నింపుట, టో బ్యాంక్ మరియు ప్రిక్యాస్ట్/ క్యాస్ట్ ఇన్‌సిటు ఆర్‌సిసి సెంట్రల్ డ్రెయిన్ మరియు క్రాస్ డ్రెయిన్ HDPE ఏర్పాటు చేయుట. (రెండు ప్యాకెట్ల విధానం). **సుమారు టెండరు విలువ:** రూ. 53,93,22,590/- **బయానా:** రూ. 28,46,700/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.7: ఇ-టెండరు నం. 35_N_SC_25_OT, **పని పేరు:** BPQ-KZJ సెక్షన్స్: ADEN/BPA సబ్ డివిజన్‌లో SSE/P.WAY/MAGH, & SKZR సెక్షన్ (మహారాష్ట్ర రాష్ట్రం)లో 11.908 కిమీ. మొత్తం పొడవు కొరకు అవసరమైన స్లోప్ కొరకు అవసరమైన లోతులో రైల్వే ఫార్మేషన్ ద్వారా TFTR వెడల్పు చేయుట/ సెస్ మరమ్మతులు, టో ఆఫ్ బ్యాంక్‌సమీపాన లో లేయింగ్ ఏరియాలు నింపుట, టో బ్యాంక్ మరియు ప్రిక్యాస్ట్/ క్యాస్ట్ ఇన్‌సిటు ఆర్‌సిసి సెంట్రల్ డ్రెయిన్ మరియు క్రాస్ డ్రెయిన్ HDPE ఏర్పాటు చేయుట. (రెండు ప్యాకెట్ల విధానం). **సుమారు టెండరు విలువ:** రూ. 14,22,35,071/- **బయానా:** రూ. 8,61,200/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.8: ఇ-టెండరు నం. 36_N_SC_25_OT, **పని పేరు:** PRPI వద్ద ప్రస్తుతమున్న గూడ్స్ షెడ్‌లో సౌకర్యాలు మెరుగుపరచుట (రెండు ప్యాకెట్ల విధానం). **సుమారు టెండరు విలువ:** రూ. 18,64,70,087/- **బయానా:** రూ. 10,82,400/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.9: ఇ-టెండరు నం. 37_N_SC_25_OT, **పని పేరు:** BPQ-ASAF సెక్షన్: Sr.DEN/NORTH/SC సెక్షన్‌లో మహారాష్ట్ర రాష్ట్రంలో 49.62 కి.మీ. ఫెన్సింగ్ పొడవు (ఫేజ్II) కొరకు NHAI యాంటి-క్రాష్ బారియర్/W బీమ్ స్టీల్ ఫెన్సింగ్ ఉపయోగించి వేగం 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట. (రెండు ప్యాకెట్ల విధానం). **సుమారు టెండరు విలువ:** రూ. 20,21,24,957/- **బయానా:** రూ. 11,60,700/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.10: ఇ-టెండరు నం. 38_N_SC_25_OT, **పని పేరు:** Sr.DEN/North/SC అధికార పరిధిలో తెలంగాణ రాష్ట్రంలో SW-1) BPQ-ASAF సెక్షన్: 57.78 కి.మీ. ఫెన్సింగ్ పొడవు (ఫేజ్ II) కొరకు NHAI యాంటి-క్రాష్ బారియర్/W బీమ్ స్టీల్ ఫెన్సింగ్ ఉపయోగించి వేగం 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట. SW-2) ASAF-PTKP సెక్షన్: 114.22 కి.మీ. ఫెన్సింగ్ పొడవు (ఫేజ్ II) కొరకు NHAI యాంటి-క్రాష్ బారియర్/W బీమ్ స్టీల్ ఫెన్సింగ్ ఉపయోగించి వేగం 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట. SW-3) PTKP-KZJ సెక్షన్: 50.34 కి.మీ. ఫెన్సింగ్ పొడవు (ఫేజ్ II) కొరకు NHAI యాంటి-క్రాష్ బారియర్/W బీమ్ స్టీల్ ఫెన్సింగ్ ఉపయోగించి వేగం 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్ ఏర్పాటు చేయుట (రెండు ప్యాకెట్ల విధానం). **సుమారు టెండరు విలువ:** రూ. 91,05,21,953/- **బయానా:** రూ. 47,02,700/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.11: ఇ-టెండరు నం. 39_W_SC_25_OT, **పని పేరు:** SW-1) VKB-PRLI సెక్షన్: VKB-SSPD స్టేషన్ల మధ్య 1X12.20 m PSC స్లాబ్‌తో ప్రస్తుతమున్న 1X12.20 m స్టీల్ గర్డర్ కి.మీ.19/6-7 వద్ద Br No.33 ప్రతిపాదిత రిప్లేస్‌మెంట్. SW-2) SC-WADI సెక్షన్:VKB-CTF స్టేషన్ల మధ్య 5X12.20m PSC స్లాబ్‌తో ప్రస్తుతమున్న 5X12.00m స్టీల్ గర్డర్ కి.మీ. 113/1-7 వద్ద Br No 123UP ప్రతిపాదిత రిప్లేస్‌మెంట్. SW-3) SC-WADI సెక్షన్: VKB-CTF స్టేషన్ల మధ్య 8X12.20 m PSC స్లాబ్‌తో ప్రస్తుతమున్న 8X12.00m స్టీల్ గర్డర్ కి.మీ.120/22-28 వద్ద Br No 134DN ప్రతిపాదిత రిప్లేస్‌మెంట్. **సుమారు టెండరు విలువ:** రూ. 6,51,17,880/- **బయానా:** రూ. 4,75,600/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.12: ఇ-టెండరు నం. 40_NW_SC_25_OT, **పని పేరు:** VKB-PRLI సెక్షన్: బాల్కి కల్యాపూర్ స్టేషన్ల మధ్య కి.మీ.137/3-4 వద్ద ఎల్‌సి నెం.71(ఎమ్) స్థానంలో ఆర్‌యుబి నిర్మాణం కొరకు ప్రతిపాదన. **సుమారు టెండరు విలువ:** రూ. 9,32,80,936/- **బయానా:** రూ. 6,16,410/- **పూర్తిచేయు కాలం:** 09 నెలలు, నిర్వహణ కాలము: 36 నెలలు.

క్ర.సం.13: ఇ-టెండరు నం. 41_S_SC_25_OT, **పని పేరు:** ఎయిర్ పుషింగ్ పద్ధతి ద్వారా 1X3.00X2.65 సైజ్ ప్రిక్యాస్ట్ ఆర్‌సిసి బాక్స్‌గా కేసముద్రం స్టేషన్ యార్డ్ వద్ద క్లోజ్ లెవల్ క్రాసింగ్స్ (ట్రెస్‌పాసింగ్ లొకేషన్) స్థానంలో లిమిటెడ్ హైట్ సబ్‌వే (LHS) కొత్త బ్రిడ్జ్ నెం.559(ఎ) కి.మీ. 421/33-35 ప్రతిపాదిత నిర్మాణం. **సుమారు టెండరు విలువ:** రూ.4,28,63,050/- **బయానా:** రూ. 3,64,400/- **పూర్తిచేయు కాలం:** 9 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.14: ఇ-టెండరు నం. 42_S_SC_25_OT, **పని పేరు:** KZJ-KI సెక్షన్: ADEN/S/KZJ సెక్షన్‌లో 10 కి.మీ. ఫెన్సింగ్ పొడవు (ఫేజ్ I) కొరకు ప్రిక్యాస్ట్ ఆర్‌సిసి ప్యానెల్స్ ఇన్వెర్టెడ్ టి ఎలిమెంట్స్ ఉపయోగించి వేగం 130 KMPH కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్ /బౌండరీ వాల్ ఏర్పాటు చేయుట. **సుమారు టెండరు విలువ:** రూ. 4,12,90,576/- **బయానా:** రూ. 3,56,500/- **పూర్తి చేయు కాలం:** 09 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.15: ఇ-టెండరు నం. 43_S_SC_25_OT, **పని పేరు:** KZJ-KI సెక్షన్: వివిధ స్టేషన్ల (ఫేజ్ II) వద్ద 35.14 కి.మీ. బౌండరీ పొడవు కొరకు 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున బౌండరీ వాల్ ఏర్పాటు చేయుట. **సుమారు టెండరు విలువ:** రూ. 38,79,10,976/- **బయానా:** రూ. 20,89,600/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

క్ర.సం.16: ఇ-టెండరు నం. 44_S_SC_25_OT, **పని పేరు:** KZJ-KI సెక్షన్: ADEN/ MDR సెక్షన్‌లో 5 కి.మీ. ఫెన్సింగ్ పొడవు (ఫేజ్ I) కొరకు ప్రిక్యాస్ట్ ఆర్‌సిసి ప్యానెల్స్ ఇన్వెర్టెడ్ టి ఎలిమెంట్స్ ఉపయోగించి వేగం 130 KMPH కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్/బౌండరీ వాల్ ఏర్పాటు చేయుట. **సుమారు టెండరు విలువ:** రూ. 2,11,74,684/- **బయానా:** రూ. 2,55,900/- **పూర్తి చేయు కాలం:** 09 నెలలు, నిర్వహణ కాలము: 36 నెలలు.

క్ర.సం.17: ఇ-టెండరు నం. 45_S_SC_25_OT, **పని పేరు:** KZJ-KI సెక్షన్: (Sr DEN/ S/SC): 15 కి.మీ. ఫెన్సింగ్ పొడవు (ఫేజ్ I) కొరకు బెజినాల్ 2000తో హై టెన్సిల్ స్టీల్ వైర్ కోటెడ్‌తో ఫిక్స్‌డ్ నాట్ ఫెన్సింగ్ ఉపయోగించి 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున బౌండరీ వాల్ ఏర్పాటు చేయుట. **సుమారు టెండరు విలువ:** రూ. 4,03,42,803/- **బయానా:** రూ. 3,51,800/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 45 రోజులు.

క్ర.సం.18: ఇ-టెండరు నం. 46_S_SC_25_OT, **పని పేరు:**SW-1) KZJ-MLMG సెక్షన్: (Sr.DEN/S/SC) 105.68 కి.మీ. ఫెన్సింగ్ పొడవు (ఫేజ్ II) కొరకు NHAI యాంటి-క్రాష్ బారియర్/W బీమ్ స్టీల్ ఫెన్సింగ్ ఉపయోగించి వేగం 130 KMPH మరియు ఆపై కొరకు ట్రాక్ పొడవున సేఫ్టీ ఫెన్సింగ్ /బౌండరీ వాల్ ఏర్పాటు చేయుట (రెండు ప్యాకెట్ల విధానం). **సుమారు టెండరు విలువ:** రూ. 93,04,42,463/- **బయానా:** రూ. 48,02,300/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **నిర్వహణ కాలము:** 36 నెలలు.

1) టెండరుదార్లు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మ్యాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.

2) బయానాను ఆన్‌లైన్ చెల్లింపులు/BG ద్వారా మాత్రమే చెల్లించాల్సిందిగా కాగోరు టెండరు దారులందరు కోరబడుచున్నారు.

3) ఏ కారణాలు తెలుపకుండా టెండరును రద్దుచేయు హక్కు రైల్వేకు కలదు.

4) GSTIN ఐడెంటిఫికేషన్ నెం.లు పొందవల్సిందిగా మరియు తమ ఆఫర్లతో పాటు దాఖలు చేయవల్సిందిగా కాగోరు టెండరుదారులందరు కోరబడుచున్నారు.

Sr.DEN/కో-ఆర్డినేషన్/సికింద్రాబాద్
A0442

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

గ్రోక్ నోటా అదే మాట

భారత్‌పై ట్రంప్ టారిఫ్‌లను నిలువరించడంలో మోదీ విఫలం • నెటిజన్ల ప్రశ్నలకు ఏఐ చాట్‌బాట్ గ్రోక్ సమాధానం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): భారత్‌పై ప్రతీకార సుంకాలు విధిస్తామంటూ అధికార పగ్గాలు చేపట్టగానే ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. భారత్ ఉత్పత్తులపై 27 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ప్రకటించారు. టారిఫ్‌ల విషయంలో అమెరికాతో ప్రధాని మోదీ దౌత్యం ఫెయిల్ అయ్యిందని, అందుకనే భారత్‌పై అమెరికా సుంకాల మోత మోగించిందని సర్వత్రా చర్చ జరుగుతున్నది. ఇదే విషయమై ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను ప్రశ్నించగా దాదాపుగా ఇవే సమాధానాలు వచ్చాయి. భారత్‌పై సుంకాలు విధించకుండా ట్రంప్‌ను నిలువరించడంలో ప్రధాని మోదీ ఫెయిల్ అయ్యారా? అంటూ ఓ నెటిజన్ 'గ్రోక్'ను ప్రశ్నించగా.. భారత్‌పై అమెరికా సుంకాలను పూర్తిగా నివారించలేకపోవడం ప్రధాని మోదీ వైఫల్యంగానే చూడవచ్చని గ్రోక్ వివరించింది. యూఎస్-ఇండియా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అమెరికా నుంచి దిగుమతి అయ్యే హై-ఎండ్ మోటార్ సైకిల్స్‌పై 20 శాతం మేర, బోర్బన్ విస్కీ టారిఫ్‌లను 50 శాతం మేర భారత్ తగ్గించిందన్న గ్రోక్ ఈ అంశంలోనే ఫిబ్రవరిలో మోదీ స్వయంగా ట్రంప్‌తో భేటీ అయినట్టు గుర్తు చేసింది. ఇతర టారిఫ్‌లను సమీక్షించడంతో పాటు రక్షణ పరికరాలను అగ్రరాజ్యం నుంచి కొనుగోలు చేస్తామని మోదీ ఈ సందర్భంగానే హామీనిచ్చినట్టు తెలిపింది. అయినప్పటికీ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గని ట్రంప్ భారత్ ఉత్పత్తులపై 27 శాతం సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారని తెలిపింది. దీంతో సుంకాల విషయంలో అమెరికాతో ప్రధాని మోదీ దౌత్యం విఫలం అయ్యిందని, ట్రంప్‌ను మోదీ వ్యక్తిగతంగా వెళ్లి కలిసినప్పటికీ ఫలితం ఏమీ దక్కలేదని గ్రోక్ విశ్లేషించింది.

స్నేహం కూడా పనిచేయలేదు

మోదీ, ట్రంప్ స్నేహంగా ఉన్నప్పటికీ, భారత్‌పై అమెరికా 27 శాతం సుంకాలు ఎందుకు విధించింది? అంటూ మరో నెటిజన్ గ్రోక్‌ను ప్రశ్నించాడు. దీనికి స్పందిస్తూ.. మోదీకి ట్రంప్ మిత్రుడైనప్పటికీ, 'హౌడీ మోదీ', 'నమస్తే ట్రంప్' వంటి ఈవెంట్లలో ఇరు దేశాధినేతలు పాల్గొన్నప్పటికీ సుంకాల విషయంలో ఇవేమీ పని చేయలేదని 'గ్రోక్' తేల్చి చెప్పింది. 'అమెరికాను మళ్లీ గొప్పగా చేయాల'న్న ట్రంప్ రాజకీయ ఎజెండానే దీనికి కారణంగా వివరించింది. అమెరికా సుంకాల వాతపై ప్రధాని మోదీ మౌనంవహించడంపై 'గ్రోక్'ను ఓ నెటిజన్ ప్రశ్నించగా.. మోదీ మౌనంపై ప్రతిపక్షాలు కూడా విమర్శలు చేస్తున్నాయని గుర్తు చేసింది. ట్రంప్ ఒత్తిడికి మోదీ తలవంచారంటూ విపక్ష పార్టీ నేతలు మండిపడుతున్నారని గ్రోక్ విశ్లేషించింది.

ఢీ అంటే ఢీ

ఈ ఇంటికి ఆ ఇల్లు ఎంత దూరమో.. ఆ ఇంటికి ఈ ఇల్లూ అంతే అన్నట్టు అమెరికాతో ప్రపంచ దేశాలు నడుచుకుంటున్నాయి.

అమెరికాకు చైనా ఝలక్ • దీటుగా ప్రతీకార సుంకాలు • 34% టారిఫ్‌లు వేస్తామన్న డ్రాగన్

ఈ నెల 10 నుంచే మొదలు • మరికొన్ని దేశాలూ అదే బాటలో? • ముదురుతున్న వాణిజ్య యుద్ధం

అగ్రరాజ్యం అధ్యక్షుడు ప్రతీకార సుంకాలు ప్రకటించిన గంటల వ్యవధిలోనే చైనా గట్టిగా బదులిచ్చింది. ట్రంప్‌కు రిటర్న్ గిఫ్ట్‌ను సిద్ధం చేసి ట్రేడ్ వార్‌కు సై అన్నది.

తమపై విధించిన 34 శాతం అదనపు సుంకాలకు తగ్గట్టుగానే అమెరికా దిగుమతులపై సుంకాలు వేస్తామని స్పష్టం చేసింది. ఈ నెల 10 నుంచే మొదలు.



- వాణిజ్య భాగస్వామ్య దేశాలపై అమెరికా ప్రతీకార సుంకాలను సవాల్ చేస్తూ ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చైనా దావా.
- భారత్, అమెరికాల నుంచి అవుతున్న మెడికల్ సీటీ ట్యూబ్ దిగుమతుల్లో యాంటీ డంపింగ్ దర్యాప్తునకు దిగిన చైనా.
- ఎగుమతులు చేస్తున్న 6 అమెరికా సంస్థల అర్హతను రద్దు చేసిన చైనా.. 16 అమెరికా సంస్థలకు ఎగుమతి అయ్యే ద్వంద్వ వినియోగ వస్తూత్పత్తులపైనా నిషేధం పెట్టింది.
- అమెరికా రక్షణ, కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ పరిశ్రమల్ని దెబ్బతీసేలా అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఆంక్షలు. ప్రపంచవ్యాప్తంగా లభిస్తున్న ఈ ఖనిజాల్లో 30 శాతానికిపైగా ఇక్కడే ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ చిప్స్, ఎల్‌సీడీ స్క్రీన్లు, మరెన్నో తయారీకి ఈ ఖనిజాలే కీలకం.
- చైనాకు వస్తున్న 143 బిలియన్ డాలర్ల అమెరికా ఎగుమతులపై అదనపు సుంకాల భారం. గత ఏడాది చైనాతో అమెరికా వాణిజ్య లోటు 295.4 బిలియన్ డాలర్లు.
- అమెరికాలోని దిగుమతిదారులతో భారతీయ ఎగుమతిదారులు చర్చించాలని సూచిస్తున్న నిపుణులు. తద్వారా టారిఫ్‌ల ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్న అభిప్రాయాలు.
- అమెరికా విద్యుత్తు వాహన పరిశ్రమకు ఇబ్బందిగా మారుతున్న వాణిజ్య యుద్ధం. ధరలు పెరిగి అమ్మకాలు, ఉత్పత్తి, ఉద్యోగావకాశాలకు దెబ్బ.
- టారిఫ్‌ల నేపథ్యంలో ట్రంప్ సర్కారుతో చర్చలకు ఉపక్రమిస్తున్న యూరోపియన్ యూనియన్ (ఈయూ) దేశాలు, వియత్నాం.

బీజింగ్, ఏప్రిల్ 4: ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్టుగా అమెరికా ప్రతీకార సుంకాలపై ఆయా దేశాలు దీటుగా స్పందిస్తున్నాయి. ఈ ధిక్కార పోరు ఊహించినట్టుగానే చైనాతోనే మొదలైంది. డ్రాగన్‌తో మొదట్నుంచీ పొసగని ట్రంప్.. బుధవారం పెద్ద ఎత్తునే టారిఫ్‌లను విధించారు. అమెరికాలోకి వచ్చే చైనా వస్తూత్పత్తులపై 34 శాతం సుంకాలు ఉంటాయని తేల్చి చెప్పారు. ఇప్పుడు వర్తిస్తున్న సుంకాలపై ఇవి అదనం. దీనికి చైనా కూడా శుక్రవారం అదే స్థాయిలో జవాబిచ్చింది. ఈ నెల 10 నుంచి మా దేశంలోకి దిగుమతి అయ్యే అన్ని అమెరికా వస్తూత్పత్తులపై మరో 34 శాతం సుంకాలు పెరుగుతాయని జిన్‌పిన్ సర్కారు స్పష్టం చేసింది. ఈ మేరకు అక్కడి ప్రభుత్వ రంగ జిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది.

ముదురుతున్న వాణిజ్య యుద్ధం

ప్రపంచంలోని రెండు ప్రధాన ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధం మళ్లీ రాజుకుంటున్నది. అమెరికా అధ్యక్షుడిగా తొలిసారి ఎన్నికైనప్పుడే ట్రంప్.. చైనాతో ఢీ అంటే ఢీ అన్న సంగతి విదితమే. అయితే అగ్రరాజ్యాధినేతగా బైడెన్ వచ్చాక ఈ ఉద్రిక్తతలు క్రమేణా తగ్గుముఖం పట్టాయి. కానీ ఇప్పుడు ట్రంప్ రావడంతో మళ్లీ కథ మొదటికే వచ్చినట్టైంది. అమెరికాకు ఎగుమతి అవుతున్న చైనా వస్తూత్పత్తులపై సుంకాల భారం ఒక్కసారిగా 54 శాతానికి చేరింది మరి. కాగా, అమెరికా విధించిన టారిఫ్‌ల ప్రభావం శనివారం నుంచే ప్రపంచ దేశాలపై మొదలుకానున్నది. తొలుత కనీస టారిఫ్ 10 శాతం, మిగతాది 9వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది.

27% కాదు 26%

ఆయా దేశాలపై అమెరికా ప్రకటించిన ప్రతీకార సుంకాల్లో భారత్‌పై పడ్డది 27 శాతం కాదని 26 శాతమేనని తాజా వైట్ హౌజ్ డాక్యుమెంట్ పేర్కొన్నది. అమెరికా వస్తూత్పత్తులపై భారత్‌లో 52 శాతం సుంకాలు పడుతున్నాయని, దాని ప్రకారం 26 శాతం భారత్‌పై విధిస్తున్నట్టు స్పష్టం చేసింది. అంతకుముందు ఇవే డాక్యుమెంట్లలో 27 శాతంగా చూపారు.

యూఎస్‌టీఆర్‌డి తప్ప: ఎల్‌ఐసీ

భారతీయ మార్కెట్‌లో ఎల్‌ఐసీకి కేంద్ర ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున ప్రోత్సాహం లభిస్తున్నదని, అందుకే ఇక్కడ విదేశీ బీమా సంస్థలు మనుగడ సాగించలేకపోతున్నాయని అమెరికా ట్రేడ్ రిప్రజెంటేటివ్ (యూఎస్‌టీఆర్) ఓ నివేదికలో పేర్కొనడాన్ని ఎల్‌ఐసీ ఖండించింది. 25 ఏండ్లుగా ఎప్పుడూ ప్రభుత్వాల నుంచి ఆ రకమైన ప్రోత్సాహం పొందలేదన్నది.

ఖరీదెక్కనున్న ఐఫోన్లు

ట్రంప్ టారిఫ్ దెబ్బకు ఐఫోన్ల ప్రియంకా బోతున్నాయి. ఆయా మాడళ్ల ధరలు 30 శాతం నుంచి 43 శాతం వరకు పెరగనున్నాయి. వీటిలో హై-ఎండ్ మాడల్ 2,300 డాలర్లు అధికంకాబోతున్నదని ప్రముఖ న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. టారిఫ్‌తో సంస్థపై పడనున్న ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా ఫోన్ల ధరలను సవరిస్తున్నట్లు తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా తయారవుతున్న ఐఫోన్లలో అత్యధికంగా చైనా లో తయారవుతుండటమే ఇందుకు కారణం. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన 799 డాలర్ల విలువైన ఐఫోన్ 16 ధర 1,142 డాలర్లకు చేరుకోనున్నది.

క్రూడాయిల్ డౌన్

క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ క్రూడాయిల్ ధర 70 డాలర్ల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ వాణిజ్య యుద్ధానికి తెరలేవడంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధనానికి డిమాండ్ పడిపోయే ప్రమాదం ఉన్నదని, దీంతో ధరలు భారీగా తగ్గాయని పేర్కొంది. దీంతోపాటు వచ్చే నెల నుంచి ఒపెక్ దేశాల రోజువారి క్రూడాయిల్ ఉత్పత్తిని 4.11 లక్షలకు పెంచేయోచనలో ఉండటం కూడా ధరలు తగ్గడానికి కారణం.

అమెరికా మార్కెట్లు క్రాష్

అమెరికా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. యూఎస్‌పై చైనా ప్రతీకార సుంకాలు విధించడంతో ఆ దేశ సూచీలు ఐదు శాతం వరకు నష్టపోయాయి. అమెరికా ప్రామాణిక సూచీ ఎస్‌అండ్‌పీ 500 ఐదు శాతం మేర నష్టపోగా, డౌ జోన్స్ 1,600 పాయింట్లు కోల్పోయింది.

బాలల కమిషన్‌లో కాంగ్రెస్ పెద్దలు!

- పదవులన్నీ అధికార పార్టీ నేతలకే
- నిబంధనలకు పాతర.. పదవుల జాతర
- చైర్‌పర్సన్‌గా ఓ మాజీ ఎమ్మెల్యే నియామకం
- అర్ధరాత్రి జీవో.. తెల్లవారే ప్రమాణస్వీకారం

హైదరాబాద్, ఏప్రిల్ 4 (నమస్తే తెలంగాణ): తెలంగాణ బాలల హక్కుల కమిషన్ రాజకీయ నిరుద్యోగులకు వేదికగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మూడు రంగుల కండువా కప్పుకున్న వారికే కమిషన్ పదవుల్లో ప్రభుత్వం పెద్దపీట వేసిందన్న ఆరోపణలు వస్తున్నాయి. చైర్‌పర్సన్ సహా ఇతర పదవుల్లో అధికార పార్టీకి చెందిన వారికే చోటు లభించిందని అంటున్నారు. నిబంధనలకు నీళ్లు వదిల